Regd No. N. 45 M. 5313

ఏడిపత్రిక

మాగ్రంథాలు
గో. కవుల సంచిక
ని. ౭ [illegible]
పుస్తకాలయం [illegible]
[illegible]
గోలకొండ పత్రికాలయం.

గోలకొండ పత్రిక

హిందువుల పండుగలు
[illegible] ప్రచురితము
[illegible]
ఇంతటి [illegible]
మరల అచ్చుకాదు.
గోలకొండ పత్రికాలయం.

102554 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను వైశాఖ శు॥ ౩ (౬౧-౫-౧౯౪౩) గురువారము ● సంచిక ౫౭

మంత్రులకు తెలియకుండ గవర్నరు చర్య

గవర్నరుకు తెలియకుండ ప్రధాని చర్య

పూర్వపు బెంగాలు ప్రధాని ఫజ్లుల్‌హఖు గారు తెలిపిన విషయములు

పోయిన ఏప్రిలు ౨౭వ తేదీన బెంగాలు రాష్ట్రపు పూర్వప్రధానిమగు ఫజ్లుల్‌హఖ్ గారు కలకత్తా నగరంలో ఒక బహిరంగసభలో ఉపన్యసించుచు తనమంత్రులను తెలియకుండ బెంగాలు గవర్నరు గారు బెంగాలు [illegible] నుండి [illegible] బియ్యము ను బయటకు పంపించుటకు ఆజ్ఞనిచ్చినారనియు, బెంగాలు రాష్ట్రములో బియ్యము [illegible] వాటిపైన విపరీతముగ సొమ్ము [illegible] కారణమనియు హఖ్ గారనిరి.

హఖ్ గారు ఆ సభలో బెంగాలు గవర్నరు గారు తనను రాజీనామా లేఖపై సంతకము పెట్టిరి. ఆ లేఖ హఖ్ గారు రాజీనామానిచ్చుటకుముందు వ్రాసిరి. ఆ లేఖలో ఇట్లున్నది: "ప్రధానమంత్రి గారికి శాసనసభలో మీరు నాకు తెలియకుండ విచారణ సంఘము నిర్మాణము చేయుటకు అంగీకరించుటలో మీవ్యవహారము కారణము మీరు నాకు వివరించవలసినవారై యున్నారు."

అందుకు హఖ్ గారు సమాధానముగ తాను శాసనసభలో తనవర్తనమును గురించి గవర్నరు గారికి ఏసమాధానముగాని చెప్పుకొనవలసిన అవసరము నిజముగ లేదనియు గవర్నరుగారు ప్రధానమంత్రిని గురించి వ్రాసినట్టి భాషను మరియొకసారి వ్రాయరాదని హెచ్చరిక చేయుచున్నాననియు తెలిపినారు.

ఆర్యసమాజ వార్షికోత్సవము

(ఒ.వి.) ఖమ్మంమెట్టు.

మే నెల ౭, ౮, ౯ తేదీలలో [illegible] శుక్ర, శని, ఆదివారములయందు ఆర్యసమాజ వార్షికోత్సవము ఖమ్మంమెట్టులో [illegible] బజారులో [illegible] బహుగ జరుగును. శ్రీమాన్ [illegible] రావుగారల్లా, నరేంద్రజీ, బన్సీలాల్ వ్యాస్ జీ, [illegible] మొదలగు ప్రముఖులు ఉపన్యాసములు ఏర్పాటు చేయబడినవి. వార్షికోత్సవ మంటపము ఏర్పాట్లు పూర్తి అగుచున్నవి. [illegible] ఏర్పాటు జరుగును.

వరంగల్లు జిల్లా కార్యకర్తల సమావేశము

(ఒ.వి.)

[illegible] వరంగల్లు, [illegible] జిల్లా కార్యకర్తల సమావేశములో [illegible] సభ్యులుగా [illegible] ౧. [illegible] రావుగారు అధ్యక్షులు ౨. మాదపాటి రామచంద్రరావుగారు ఉపాధ్యక్షులు, ౩. శ్రీ [illegible] నారాయణరావు, ౪. యం. యస్. రాజలింగంగారలు కార్యదర్శులు. ౫ శ్రీ [illegible] కృష్ణమూర్తి గారు కోశాధ్యక్షులు.

[illegible] ఏర్పడినది.

గాంధిగారిని వదలవలెను

జార్జి బెర్నార్డుషా గారి సూచన

మదరాసు, (టప్పావ్వారా)

భారతదేశ సమస్యపరిష్కారమును సూచించుటకు జార్జిబెర్నార్డుషాగారిని అడుగగా, రాజాజీగారు గాంధిగారిని విముక్తులచేసి, ఆయన అరెస్టును [illegible] ప్రభుత్వమువారి అవివేకమునకు క్షమాపణ చెప్పుకొనవలెనని [illegible] సూచించినట్లు షాగారు జవాబిచ్చినట్లు [illegible] పత్రికయొక్క [illegible] విలేఖరుడు వ్రాసినాడు.

హి. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు ప్రభుత్వ సభలో ఆహారపదార్థముల సరఫరాశాఖ [illegible] నిర్మించి [illegible] ఒక మంత్రిని ఏర్పాటుచేయబోవుచున్నట్లు "దక్కన్ క్రానికల్"కు తెలియుచున్నది. ఆహారపదార్థముల సరఫరాశాఖ [illegible] ఏర్పాటు చేయబడినది.

హైదరాబాదు స్టేటు [illegible] సమావేశము ప్రధానమంత్రి [illegible] అధ్యక్షతలో ఏప్రిలు ౨౭వ తేదీన జరిగినపుడు ఆహారపదార్థ సరఫరానుగురించియు, హైదరాబాదు [illegible] స్థాపననుగురించియు చర్చచేసిరట.

* * *

ప్రకటన

నాకక్షిదారుడగు పెద్దేదుల రామకిష్టయ్య వల్ద అనంతరామయ్య, భికన్నూరు, తా॥ కామారెడ్డిగారి కోరికప్రకారము సమస్తజనులకు తెలియజేయుడము ఏమనగా. భికన్నూర్ గ్రామము, తా॥ కామారెడ్డి, జి॥ నిజామాబాదు మరియు రామాయంపేట గ్రామము, తా॥ మెదక్, జి॥ మెదక్ లో పెద్దేదుల అనంతరామయ్య వల్ద రామకిష్టయ్యగారి స్వాధీనములోనున్న ఇండ్లు, అనంతరామయ్య మరియు రామకిష్టయ్యగార్లయొక్క సమిష్టి కుటుంబపు స్వార్జితమైన ఆస్తి కొరకు అనంతరామయ్యగారికి. నాకక్షిదారుని ఆజ్ఞలేనిది సదర్ యిండ్లనుగాని వాటిలోని భాగమునుగాని అమ్ముటకుగాని, గిర్వి పెట్టుటకుగాని, మరేవిధముగనైన అన్యాక్రాంతము చేయుటకుగాని హక్కులేదు.

అనంతరామయ్యగారు సమిష్టి కుటుంబపు ఆస్తిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నట్లు నాకక్షిదారునకు తెలియుచున్నది. అందరకు తెలియజేయుడము ఏమనగా సదరు యిండ్లను కొనుటకుగాని మరేవిధముగాగాని తీసికొనగూడదు. అటులకొన్న లేక తీసుకొన్నవారు నాకక్షిదారుని ఖర్చులు మరియు వాటి సర్వనష్టములకు పాల్పడవలసి వచ్చును.

తే॥ ౨౭ ఖుర్దాదు ౧౩౫౨ ఫ.

దీవాన్ [illegible] కేల్కర్
ఎం. ఏ. ఎల్ ఎల్. బి.
వకీలు.
సుల్తాన్‌బజారు, హైదరాబాదు దక్కన్.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర వైశాఖ శు॥ ౨ గురువారము

మైసూరు పంచాయతులు

మైసూరు సంస్థానములో అనేక సంవత్సరాల క్రిందటనే పంచాయతీ పద్ధతి ఏర్పాటు చేయబడి యున్నది. మన హైదరాబాదులో ఇక ముందుకాలములో పెద్ద పెద్ద గ్రామాలలో అనగా ౨౫౦౦ కంటె ఎక్కువమందిఉండే గ్రామాలలో అనగా ప్రభుత్వమువారే చెప్పినట్లుగా ఇంచుమించు ౧౦౦౦ గ్రామాలలో పంచాయితీబోర్డులు ఏర్పాటు కాగలవు. అట్లు ఎన్నడో అవియేర్పాటగుటను గుర్తించినవలె అవి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. ఎందుకంటే అందులోని సభ్యులను ప్రజలు ఎన్నుకొనరు. వాటిలోకూడా మతతత్త్వాలకు ప్రధానస్థానమున్నది. వాటి కర్తవ్యాలు తక్కువ. వాటివలన ప్రజలకు కలిగే మేలు కానరాదు. ఈ విషయాలను గూర్చి విపులముగా చర్చించినాము. ౨౨ వేల గ్రామాలు గల యీ హైదరాబాదు రాష్ట్రములో ౧౦౦౦ గ్రామాలలో మాత్రమే నామకార్థపు పంచాయితులు ముందుకాలములో ఏర్పాటుకాగలవు. ఇక మైసూరులోని పరిస్థితినిగురించి తెలుసుకొందము.

మైసూరులో ఇప్పుడు ౧౧౧౨ పంచాయతీ సంఘాలున్నవి. అనగా ప్రతి గ్రామములోకూడా ఒక పంచాయతీ సంఘమున్నది. సంఖ్యనుబట్టి చూస్తే అదిచాలా తృప్తికరముగానున్నది కాని వాటి అధికారాలెట్టివి అని విమర్శించితే వాటికెన్ని లోపాలు లేకపోలేదు. అన్ని పంచాయతీలలో ౭౭౫ సంఘాలుమాత్రమే తమ అధ్యక్షుని తామే ఎన్నుకొనును. మైసూరు పంచాయతీసంఘాలవద్ద మొత్తము ౨౮ లక్షలరూపాయిలకుపైగా మూలధనమున్నది. గతసంవత్సరము వాటి ఆదాయము ౧౬ లక్షలకుపైగా ఉండెను. వ్యయము ౧౨ లక్షల ౫౬ వేలకుపైగా నుండెను.

ఈ గ్రామ పంచాయతీలకు అధికారాలు అంతగా కానరావు. అయినను అవేవో తెలుసుకొనదగినవై యున్నవి. బ్రిటిషు ఇండియాలోని పంచాయతీబోర్డులకు కొంతవరకు క్రిమినల్ కేసులవిచారించు అధికారాలు, కొన్నిదినాల జైలు శిక్షవిధించు అధికారాలు కలవు. మరియు సివిలుకేసులలో చిన్నచిన్న మొత్తాల వివాదాల పరిష్కరించు అధికారాలు కలవు. ఇట్టి దివానీ, ఫౌజ్దారీ అధికారాలు మైసూరు పంచాయతీలకు లేవు. ఊడ్పించుట, కడిగించుట, గోడ్లువేయించుట, మరమ్మతుచేయించుట, బావులు త్రవ్వించుట, జనుల ఆరోగ్యమును విచారించుకొని చికిత్సలుచేయించుట, మురికి గుంటలను పూడ్పించుట, సత్రాలు, దేవాలయములు, చెరువులు రిపేరుచేయించుట, బాటచెట్లను, ఫలవృక్షాలను నాటించుట, రైతులకు మేలైన సేద్యపు పరికరాలు, విత్తనాలు సప్లయిచేయుట, ఉత్తమము కోడెలను పెంచి పశువృద్ధికి తోడ్పడుట, గ్రామ గ్రంథాలయములను పఠనాలయములను ఏర్పాటుచేసి నడిపించుట: ఇట్టివే మరికొన్ని పనులనుచేయుచుట ఈ గ్రామ పంచాయతీలు చేయు [illegible].

అయితే పైపనులు పనికిరానివని యెవ్వరున్నూ చెప్పుటకు సాహసింపరు. అవన్నియు మంచిపనులే, గ్రామాభివృద్ధికి చాలాముఖ్యమైనట్టివే. మైసూరు పంచాయతీ బోర్డులకు అన్నింటిలోను పైవిషయాలు జరిపింపబడినట్లు కానరాదు. కొన్నికొన్ని కార్యాలు మాత్రమే కొన్నికొన్ని సంఘాలు నిర్వహించుచున్నవి. కొన్ని సంఘాలు పాఠశాలలనుగూడా సాగించుచున్నవి. కొన్ని గ్రంథాలయాలను పఠనాలయాలను నడిపించుచున్నవి. కాని అనేక పంచాయతీ సంఘాలలో యూనానీ లేక ఆయుర్వేద వైద్యాలయములు ఏర్పాటైయున్నవి. మైసూరు హిందూసంస్థానం కావున ఆయుర్వేదానికే ప్రాధాన్యత నిచ్చి ఏనాలుగువేలనో యూనానీ ముఖాన పారవైచి ఆ మొత్తములోపలనే ఏకేష్టముంటే సరిపెట్టుకొనుడు అని హకీములకు హుకుములు యిచ్చినట్లు ఎందును కానరాదు. పంచాయతీ సంఘాల ఇష్టముపై వదలివేసినట్లున్నది. ఎట్లయితేనేమి ప్రభుత్వమువారు వైద్యములో ఒకపక్షము వహించినట్లు కానరాదు. పైగా గ్రామాలలో వారానికొక్కసారి పాశ్చాత్యవైద్యము తెలిసిన ఒక డాక్టరు పర్యటనము చేయుచున్నారు. ఇది చాలా మంచివిషయము. హిందూస్థానమంతటను ఇతర దేశీసంస్థానాలలోను ఈ పద్ధతిని ప్రచారముందుంచుట చాలాఅవసరము. గ్రామాలలో వైద్యసహాయం వైద్యులసలహా ఇచ్చేదిక్కులేక చాలామంది రోగాలతో ఆయాసపడి నష్టపడుచున్నారు.

మైసూరులో బావులు త్రవ్వించుట గ్రామగ్రామమునకు బాటలువేయించి మరమ్మతులోనుంచుటను చేయించుచున్నారు. గ్రామాలలో నీటివసతియొక్క అవసరము అద్వితీయము. నీటినుండియే నానారోగాలు ఉత్పత్తియగును. నీటి సౌకర్యములేని గ్రామాలలో రోగాలెక్కువ. మరియు గ్రామములలోని ద్రవ్యాన్ని అన్యాయముగా పట్టణాలపై వ్యయముచేయుట హిందూస్థానమంతటను పరిపాటియైపోయినది. పన్నులరూపముగా గ్రామజనులు సర్కారీ ఆదాయములో ముఖ్యాతిక భాగమునకు ఆధారభూతులైయున్నారు. కాని సర్కారువారు పట్టణాలపై ఎంతవ్యయము చేయుదురో దానిలోని దశాంశమైనా గ్రామాలపై వ్యయము చేయరు. గ్రామజనులకు నోరులేదు. వారిలో ప్రశ్నించుశక్తిలేదు. వారిని పశువులనుగా ఇతరులుచూచితే ఆశ్చర్యములేదు. మైసూరువారు గ్రామములందు త్రాగుడునీటివసతికై చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయములు. ఆసంస్థానమువారు గ్రామాభివృద్ధికిగాను అయిదుసంవత్సరాల ప్రణాళికను సిద్ధముచేసినారు. ఈయయిదుసంవత్సరాల ప్రణాళిక నవ్యానుండి దిగుమతియైనపద్ధతి. పేరు ఆకారము ఒకటేకాని క్రియాఫలితము భిన్నించియున్నది. వైలక్షణ్యము, విశ్వాసము, శ్రద్ధాలేకుండా నామకార్థం ప్రణాళికలు కావింపబడినాని ప్రచారముచేస్తే ఏమిఫలించును.

మైసూరులో పంచాయితీలు చేయుచున్న పనులలో ఒకటిమాత్రము ముఖ్యముగా పేర్కొనదగినదైయున్నది ౧౧౦౬౧ గ్రామపంచాయతీలలో పఠనాలయాలు స్థాపించి వాటికిగాను మంచి మంచి పుస్తకాలుకొని గ్రామజనులు చదువుటకై యిచ్చుచున్నారు. ఈకాలములో పఠనాలయముల అవసరము చాలాకలదు. విద్యవచ్చినవారికే పఠనాలయములు. కాని నూటికి ౭ మందికి విద్యవచ్చిన హైదరాబాదురాష్ట్రములో కాని నూటికి ౧౫మందికి విద్యవచ్చిన మైసూరులోకాని పఠనాలయాల ప్రయోజనమంతగా కానరాదు. నూటికి ౫౦ వరకైనా విద్యవచ్చినవారుంటే అదొక అందచందముగా నుండును. ఇప్పటి నిరక్షరాస్యతలో పఠనాలయాలు గుడ్డివానికి అద్దముచూపించినట్లుగానుండును. అయినను గ్రుడ్డిఅయినాసరే మెల్లయైనా సరే ఒంటికంటి గ్రుడ్డియైనాసరే పఠనాలయాలున్నవికదా అని సంతోషించవలెను. మొత్తానికి ప్రభుత్వానికి ప్రజలకు, అధికారులకు, అనధికారులకు పరస్పరసేవ, సానుభూతి యుండవలెను. అవిలేకుండినట్లయిన ఎన్ని చేసినను అవి నటనలుగాను, బూటకములుగాను ప్రచారార్థము చేసినవిగాను ఉండును. మైసూరుసంస్థానములోని పంచాయతీ సంఘాలదర్జా ఇంకాచాలా ఎక్కువ కావలెను. అయినను ఉన్నంతవరకు బాగానే నడచినచో అనిమాత్రము అంటే దోషములేదు.

పాతబావులు

౨౭ ఖుర్దాదు ౧౩౫౨ ఫ. నాడు హైదరాబాదు ప్రభుత్వ ప్రకటనశాఖవారు ప్రకటించినవార్తను రైతులుగమనించవలెను. ౧౩౦౭ ఫసలీకి పూర్వములో త్రవ్వబడిన బావులన్నియు వాటి నెవ్వరుత్రవ్వినాసరే అవిసర్కారీ బావులని ఒకనిర్ణయముచేసివాటి క్రింద సేద్యమగుభూములపై తరీపన్నును తీసుకొనుచుండిరి. ఇదిఅన్యాయమని ఆంధ్రమహాసభవారు బహుపర్యాయములు తీర్మానాలుచేసి ప్రభుత్వమువారికి మనవిచేసుకొనియుండిరి. భూశాఖాధికారులతో ఆంధ్రమహాసభాధికారులు కలిసి పాతబావులకు ఖుష్కీపన్నునే విధించవలెనని నచ్చజెప్పిరి. ఇంచుమించు ౫ ఏండ్లనుండి ఖాల్సాలో రూపాయిలో ౦-౧౦-౮ ప్రకారము మాఫీలిచ్చుచు వచ్చిరి. తుదకు ఇప్పుడు మ. ఘ. వ. నిజాంప్రభువుగారి ఫర్మానుద్వారా పై మాఫీలు శాశ్వతముగా ఇచ్చియున్నారు. ఖాల్సాఇలాఖాలో రూపాయికి ౦-౧౦-౮ ప్రకారమున్నూ ఇతరజాగీరు ఇలాఖాలలో రూపాయికి ౩ అణాల ప్రకారమున్నూ మాఫీలు స్థిరపరచియున్నారు. జాగీరు యిలాకాకుగూడా ౦-౧౦-౮ మాఫీ (పరిహారము)చేయుట న్యాయము. పైగా ఖాల్సాలో ౧౩౦౭ ఫ. తర్వాతిబావుల క్రింది భూములపై ఖుష్కీపన్నులను తీసుకొను చుండగా ౧౩౦౭ ఫసలీకిపూర్వములోనివైన పాతబావులపై బాగాయత్ ధారాలు తీసుకొనునట్లు పర్యవసానంగా తేలుచున్నది. ఇదికూడా తీసివేసి ఖుష్కీపన్నులుతీసుకొనుట న్యాయము. ఇంతమాత్రమైనా ఇన్నేండ్లుగా ప్రాధేయపడగాపడగా ప్రభుత్వమువారంగీకరించి అనుగ్రహించినందులకు వారికి రైతులంతా అందులోనుముఖ్యముగా తెలంగానా రైతులంతా కృతజ్ఞతాబద్ధులై యుండగలరు. ప్రభుత్వమువారి యీయౌదార్యమునకు మేమువారిని ప్రశంసించి అభినందించుచున్నాము.

హైదరాబాదులో దెబ్బల సంతర్పణ

(స్వ. వి.)

ది. ౨౭-౭-౫౨నాడు రాత్రి ౯గంటల తరువాత సుల్తానుబజారు ౧ని బిగ్ షాప్ ఆఫీసు వైపునుండి ఇద్దరుఅరబ్బులు ఒక మిలిటరీజవానును వెంబడించుచు కంచపాలిమాల్కోటు వైపునకు పారిరి. మిలిటరీజవాను ఒకహిందువువెనుక దాగి తనను అరబ్బులు కొట్టవచ్చుచున్నట్లును కాపాడుమనియు అరచెను. పైవెంబడించిన వ్యక్తులు మిలిటరీ వానికి అడ్డమున్నవ్యక్తిని రెండుమూడు గ్రుద్దులువేసిరి. ఇదంతయు అక్కడికెదురుగా బట్టలదుకాణమునుండిచూచుచున్న సత్త్యయ్యఅను అతడువచ్చి కొట్టుచున్నవానిని పట్టుకొనెను. వెంబడియున్న మరియొక అరబ్బు ఈసత్త్యయ్యను జంబియాతో కొట్టబోగా సత్త్యయ్యభయపడి వానిని వదలివేసెను. ఇంతట్లో సుమారు ౧౦౦మందిజనము గుమిగూడిరి. పోలీసు జవానుకూడ వచ్చెను. ఆగుంపులోనే ఉన్న ప్రభాత క్లాత్ స్టోరు వర్తకుడగు వెంకటరామయ్యను సేట్ తానుమల్ యొక్క హోటలు మేనేజరును ఈ ముండగులు చాలదెబ్బలు కొట్టిరి. పైవారికినెత్తి పగిలినది. వారిప్పుడు ఆస్పత్రిలో అపాయస్థితిలో నున్నారు. తరువాత ఆఅరబ్బులు గుంపును చెదరగొట్టుటకు కత్తులు కట్టెలు తీసుకొనుము హుసమాజ్ కిడిసంమగుండా బయలుదేరి దారిలో కనపడినవారినిపడీపించుచు "పీడుహిందువుకనుక కొట్టుకొట్టు" అను కేకలతో పలువురనుకొట్టిరి. ఈబాపతుదెబ్బలుతిన్నవారిలో మాకు తెలిసినంతవరకు ౧. గోలకొండపత్రిక ప్రూఫ్ రీడరు అగు నరసింహాచారి, ౨.రఘునాథమల్ బ్యాంకులోఉద్యోగియగుసీతాపతి, మరియొక ఆడమనిషియు కలరు. పైదెబ్బలుతిన్నస్థలము దేవిడీనుబాగునకు ఆంధ్ర కుటీరమునకును మధ్యభాగము. సీతాపతిని కొట్టినతర్వాత మసీదువైపు ఆ దుండగులు బయలుదేరి తమ కెదురుగావచ్చుచున్న మాడపాటి హనుమంతరావుగారి అన్నకుమారులైన రామచంద్రరావుగారి కాళ్ళసందున దుండగులలో ఒకడు తనసైకిలును దూర్చెను. రామచంద్రరావుగారు ఇదేమిటనుచుండగనే వారి నెత్తిపైన [illegible] దెబ్బకొట్టిరి. వారితల పగిలినది. వారివెంబడియున్న పరంగిల్ కాపురస్థుల కుమారునికి దెబ్బలసంతర్పణనుచేసిరి. తరువాత యీ దుండగులు ట్రూపుబజారు వైపుగల్లీలో పడిపోవుచు తమకెదురైన వల్లూరి సూర్యనారాయణరావు (వకీలు)గారి బావమరదినికొట్టబోగా ఆయన పారిపోయి ప్రక్కనున్న యిటు దాగుకొని ప్రాణములు దక్కించుకొనెను. అక్కడను ఆ ఆమనుష్యులు కొల్లాపురంరాజుగారి భవనము ప్రక్క గల్లీగుండా పారిపోయిరి.

హైదరాబాదు రేడియో తెలుగు కార్యక్రమము

౧౩౫౨ఫ. తీరు నెల ౨ వ తేదిన సాయంకాలము ౫గంటలకు హైదరాబాదు(దక్కన్)రేడియోలో శ్రీ బి. రామకృష్ణారావుగారు "అంతస్సాక్షికర్తవ్యము"ను గురించి భాషింతురు. తర్వాత సంగీతము, యుద్ధవార్తల సింహావలోకనము జరుగును.

హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభ

పైమహాసభయొక్క స్థాయిసంఘసభావేశము రాబోవు తేది ౧౧వ తేది శుక్రవారము సాయంకాలము ౬గంటలవేళ హైదరాబాదునగరమందు జాంబాగులో స్వకార్యాలయమందు సమావేశముకాగలదని ఆసంఘముయొక్క కార్యదర్శియగు యల్. బి. గానుగారు ప్రకటించినారు. ఈసమావేశమందు చర్చించదలచినవిషయమును వివరించుచువారు ఈ ప్రజాపక్ష విద్యామహాసభ వరంగల్లో పర్భణిలోజరిగిన తర్వాత దాని స్థాయి సంఘమువారు ఆమహాసభలో ఆమోదించిన తీర్మానములను ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చినట్లును ముఖ్యముగా ఏభాషలో చదువు చెప్పవలెనను అంశమును గురించి ప్రభుత్వమువారిదృష్టిని ఆకర్షించినట్లును ప్రభుత్వమువారు అందుకు సమాధానమీయనట్లును అందుపై స్థాయిసంఘమువారు ౧౩వ మార్చి ౨౭వ తేదిన మాతృభాషాసాధనమును జరుపదలచిన బహిరంగసభలకు అనుమతినీయనట్లును తెలిపినారు. ఆతర్వాత ప్రభుత్వమువారు ఖాస్గీబళ్ళనియమములలో కొంతభాగములను రద్దుచేసి మిడిల్ బళ్ళవరకు క్రొత్తవాటిని పెట్టుకొనుటకుముందుగా ప్రభుత్వమునుండి అనుమతిపొందనవసరము లేదనియు, బడినిపెట్టుకొనుచున్నట్లు తెలిపినచో మాత్రము చాలుననియు హైస్కూళ్ళస్థాపనకుమాత్రము ప్రభుత్వసభాధ్యక్షులగు ప్రధానమంత్రిగారి అనుమతి అవసరమనియు ఏర్పాటుచేసిరి. తర్వాత మరికొన్ని నెలలకు ప్రభుత్వమువారు బాలికలకు లోయర్ సెకండరీస్కూలు పద్ధతిలో ఉర్దునిర్బంధమును తొలగించినట్లు ప్రకటించిరి. కాని హైస్కూలుపద్ధతిగలబళ్ళలో చదువుచుండు బాలికలకు లోయర్ సెకండరీ తరగతులలోకూడ ఉర్దు నిర్బంధముగ నేర్చుకొనదగిన భాషగనుండవలెనని స్పష్టముగ చెప్పిరి.

ఖాస్గీబళ్ళసంఘము ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషను రాష్ట్రములోని మిషనరీస్కూల్సు సికిందరాబాదులోని స్కూళ్ళతోసహా [illegible] ఖాస్గీసెకండరీబళ్ళకును ప్రతినిధిగనున్నది. [illegible] కోరినప్రకారము ఖాస్గీబళ్లు మాతృభాషలో విద్య బోధించుపద్ధతిని ఉంచుకొని హైదరాబాదు సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డువారి వ్యవస్థలో చేరవీలగునా ఉర్దులో విద్యనేర్పించనిచో పొరుగురాష్ట్రములలోని మెట్రిక్యులేషను బోర్డులతో చేరవలసి యుండునా అనువిషయమును ప్రభుత్వమువారు ఇంకను ప్రకటించలేదనియు ఆప్రకటన ఇప్పుడు చేసినచో మరల జూను నెలలోగా ఖాస్గీబళ్లు ఈ రాష్ట్రములో ఇకముందు ఏవిధముగ పనిచేయగలవో నిర్ణయించుకొనవీలగుననియు, ఖాస్గీబళ్ల ఉర్దునిర్బంధమును తొలగుటవలన వాటి స్థాపకులయొక్కయు, పోషకులయొక్కయు, వాటిలో చదువువిద్యార్థుల పోషణకర్తలయొక్కయు ఆశయములకు అపరాధము చేయుటయగుననియు, ఉర్దునిర్బంధమును ఒప్పుకొనుటవల్ల ప్రయోజనమేదైన ఉండునా, లేక ప్రజలధనమును శ్రమను ఇంతకంటె ఎక్కువ ప్రయోజనకరమైన విధముగ వినియోగించుకొనుట మంచిదా అను ప్రశ్ననిపుడు స్థాయిసంఘమువారు ఆలోచించవలచినారనియు కార్యదర్శిగారు ప్రకటించినారు.

తెలంగాణా రైతుపాట

(తెలంగాణా రైతులు కూటికేమి లేకపోతే, పాటలు కొట్టి ఎద్దులు వానగా బాకీలు చేసి మరలకొత్తవి కొని విత్తనానికి నాగులు తెచ్చి, పండించినదంతయు అప్పుడయ్య (అప్పులిచ్చినవారు) కొంపకు తోలి వారు కరుణతో దయదలచి వదలిన కల్లములోని కుంటికొంజల గంజిని ఉప్పు రవ్వ లేకుండా త్రాగి, చొప్పకట్టలవలె సోలుచు జీవచ్ఛవాలై యున్నను పొలిమేరల పండుగలు వచ్చినప్పుడు తమ పోయిన జీవితము నందు గురించియే జాజిరిపాటలను పాడుకొనుచు కాలమును వెళ్లబుచ్చుకొనుచుందురు. క్రిందిపాటను ఓరుగల్లు జిల్లాలోని మానుకోట తాలూకాలోని గ్రామాలలో జనులు పాడుదురు. తెలంగాణా రైతుల దుస్థితిని ఈపాట చాలాబాగా వెల్లడించుచున్నది. ఇట్టి పాటలెన్నో దేశమందు వ్యాప్తిలో కలవు. పాఠకులు పంపుటలేదు. కాని మంచివిమర్శకులతో వేయుటకు సిద్ధముగానున్నాము

— గో. ప. సం)

జాజిరి! జాజిరి! జాజిరి! పాపా
జాజూ! లాడవె! గాజూల! పాపా
తూర్పునుండి వచ్చెరా ఉప్పతెలక్కా
పడమటనుండి వచ్చెరా పర్వతాల నక్క
అనక్క యానక్క తోడెరా బక్క
తోడెంగ తోడంగ తోడెంగ వొకి
తోడెంగ తీసుక వొగయ్యకస్తే
జోగయ్య రెండు జొన్నగింజ లిచ్చె
జొన్నగింజలతోడ పడమట వోలె
పడమటనావు రెండు పయ్యేళ్లుదొ
వలపటెద్దూ కేరు వయ్యారిముక్కా
దాపటెద్దూ కేరు తగధర్మరాజూ
వలపటపగ్గం దాపటవేసి
దాపటపగ్గం వలపటవేసి
ఏటివద్దున ఎగసాయంచేస్తే
ఈడ్చికొట్టె ఇరువైపుట్లు
అర్చికొట్టె అరువైపుట్లు
అన్ని కొంచాబోయె అప్పయ్యభోరా
ఇనుకో ఇనుకో ఇద్దమే ఉంచే
తాలో తాలో తవ్వెడే ఉంచే
మన్నో మైలో మానెడే ఉంచె
ఉప్పులేని గంజి తాగితిమయ్యా
చొప్పకట్టలోలె సోలితిమయా
కుక్కిమంచము న కూలితిమయ్యా
నల్లి కరువగ క్రింద దొల్లితిమయ్యా
జాజిరి జాజిరి జాజిరి పాపా!
జాజాలాడవే గాజూల పాపా॥

తోడెంగ — కొనలు విరిగిన వరిగింజలు
పయ్యేళ్లు— పయ్యపెద్దు— ఎర్రని ఎద్దులు.
అప్పయ్య— అప్పులిచ్చిన అయ్య
ఇనుకు— కల్లముచేయుగా మిగిలిన మంటిగింజలు.

ఆ... దార్థాల కరవు

(స్వంత.) సిరిసిల్ల, ౨౫-౭-౧౩౫౨ఫ.

సిరిసిల్ల గ్రామము రాజరాజాబాదు తాలూకాకు కరీంనగరం జిల్లాలో చేరింది. ఈ గ్రామము నందు (౫౦౦)వందలకు పైగా గృహములు కల దు. ఇచ్చట సహజముగా తాము పీడన, ఒకరికి ఒకరు కొంతకాలము నుండి ధరలు తగ్గించకయుండున్నను, తాము దినుసులు ఎక్కువ ధరలకు అమ్ముచు హెచ్చించ కయున్నను వడి ... జరిగినది. గత ఆరు నెలలనుండి ప్రతి దినుసు ధర చాలా హెచ్చయినందున కీర ... కష్టించిరి. అందుచేతనేవారు ధాన్యములకొరకై చెప్పవచ్చిన నూరి పోలీసు పటేలుగారు తహ శీలుగారికి రిపోర్టు చేయగా శ్రీ తహశీలుదారు గారి గ్రామములో మకాంచేసి పటేలుపట్వారి, పోలీసులను తనవద్దకు పిలిపించి మరియు అంద రు వర్తకులను పిలిపించి ముందుగా నిజాం ప్రభువు ఫర్మానా ప్రకారం రూపాయికొక్కంటికి అమ్మవలసినదిగా వ్యాపారులందరికి శాసించిరి. ... ఒక రీతిగా వారి మాట ఇచ్చుటకై ... లిస్టు సిద్ధపరచి వారి ఆస్థానమునకు ... కాని సర్కారునుండి ఒకదుకాణ ఏర్పాటు చేయలేదు వారు వెళ్లినతరువాత ... సాహుకార్ల వద్దకుపోయి అను ... సమీపమున నున్న ... గ్రామములనుండి సన్నని ఇసుక తెచ్చి వడ్లలో కలిపి ... ఈలోపల ఈ ఊరి ... గ్రామోపాధ్యాయులగు మహమ్మద్ ... గారు రహస్యముగా కొనుగోలు చేయుచున్నవారిలో ... ప్రత్యేకముగా తనకు సరిపోవునంత ధాన్యమును తెచ్చి తినుచు ఇతరులకై చాలా శ్రమపడవలసి యుండెను. వారు ... పటేలు పట్వారీలు తనకు ఇంకేమియు లోకము లేదని చెప్పి ... పోయిరి. ... ప్రధానోపాధ్యాయుడు గారు తిరిగి ... కొనిరి. కిరాయి... కొనినందున ... ధాన్యము కొలుచుట మానిరి. ప్రస్తుతము తినుటకు లేనివారు ... యాలు పట్టుకోయి ... ఏ ధరకు ఇచ్చినాసరే కొనెదమని, లేవు లేవు అని తిరిగి ... కాబట్టి ఆంధ్ర మహాసభ యొక్క ... సంఘముల వారు ... ఏర్పాటు చేయుంచవలెనని ... ప్రార్థించుచున్నారు

ఇట్లు
యు- యస్- శర్మ

కరీంనగరము జిల్లాలో రాళ్ల వర్షము

(స్వంత)

లక్ష్మీపురము, ౨౫-౭-౫౨ ఫ

కరీంనగరం జిల్లాలో విపరీతమైన వడగండ్లవాన కురిసినది. తాలూకాలో (౧ కరీంనగరం ౨ సిరిసిల్ల) గలవు. సిరిసిల్ల తాలూకాలో మరీ ఎక్కువ, మా గాణి ఒక్కొక్కటి ... కొంత నష్టము రూపాయిల ధర గలదు.

కరీంనగరం తాలూకాలోని ... మండలములు విపరీతముగ వడగండ్లు తాకి నష్టమైనవి. ౧౦ ఖుర్దాదునుండి నేటివరకు ప్రతిదినము రాళ్ల వానలు కొట్టుచునేయున్నవి, ౧౨ ఖుర్దాదునాటి సాయంకాలము సిరిసిల్ల తాలూకా తూర్పుభాగ గ్రామాలలో పొత్తూరు, నరసయ్యపేట, గాలిపల్లి గుండారము, మల్లాపురములో రాళ్లవానవలన మిక్కిలి నష్టము కలిగినది. మల్లారము గ్రామములో అర సేరు బరువుగల రాళ్లు పడి పుట్టగొలది ధాన్యము కలసిపోయినది. గడ్డికూడ పొట్టు పొట్టుయిపోయి నది. ఇండ్ల పైకప్పులు పగిలిపోయినవి ఒక్క పశువులు చచ్చిపోయినవి. ఇదేరోజున కరీంనగరం జిల్లాలోని కొత్తపల్లి గ్రామములో చెరువుగర్భము లో అలికిన... యుంటగలదు. కాజీపురము శనిగరము గాదారము గొల్లపూరము మీదుగా ఈ రాళ్లవాన ... తెలియవచ్చినది. ౧౫ ఖుర్దాదునాడు సాయంత్రము సిరిసిల్ల తాలూకా ఉత్తరభాగము గ్రామాలగు మర్రిగడ్డ, గంగరి, హన్మాజీపేట, మల్లారము, జాయిమపరము, లింగ ముపల్లి, మానువాడ, ముద్దాపూర గ్రామములలో తా... గా బాధపడినవి. గడ్డికూడ పనికిరా కుండ పోయెను, ౧౬ ఖుర్దాదునాడు సిరిసిల్ల తాలూకా పడమర భాగమున ఉరుము మెరుపు పెనుగాలితో వచ్చిన ౧౭, ౧౮, ౧౯ తేదులలోగూడ చుట్టు పెట్టు ఉరుము మెరుపు పెనుగాలి వీచుచున్నది ఎక్కడ ఎచ్చట పిడుగు పడియుండు ఎంతటి కొంపలు కాల గుచున్నవో ఇంకనూ తెలియరాకున్నది. ఒక ప్రాంతముల ఉపద్రవములు మరియు ముప్పువని తెలియుచున్నది.

ని. రా. ఆంధ్రమహాసభ వారికి విజ్ఞాపనము

అయ్యా!

నిజాంరాష్ట్రమంతటా ఆంధ్రమహాసభలు క్రమక్రమముగా నాలుగుమూలలా వ్యాపించి అభివృద్ధి చెందినమాట అక్షరాలా నిజమే. కానిదానికి చేతికి తగినపనిలేదని.

గ్రంథాలయాలు వ్యాకరణము తద్వారా సాహిత్యమంతా వీరిముక్కు చివరిదగ్గరిది. ఐనా మనవాళ్ళ సాహిత్యంపైన చూపిన ఉదాసీనభావం వల్ల దక్షిణాంధ్ర నిరసితంచేయబడ్డదిగాదు. ఇదివరకైన అసలు క్రమంగా తెలంగాణానికి లోటంటే ఏదో వేస్తున్నది. విజ్ఞానానికి — సంస్కృతికి ప్రతిపత్తి గలదని నమ్మితే నాదేశానికి సర్వ్యాపమైన నాగరికతలో పడటము — గలు ఆంధ్రమహాసభ ఐనా — మరొక పరిషత్తు ఐనా ప్రచార — ప్రబోధాలకు ఉపకరణాలు మాత్రమే. ఇవిలేక ఎంతో మందికవులూ — ఎంతో మంది రచయితలూ — దిగ్దంతులైనవాళ్ళు ఉండి కూడా, "నిజాంరాష్ట్రంలో కవులు లేరు" అన్న అపవాదానికి భాజనులయినాము. శ్రీసురవరం ప్రతాపరెడ్డిగారు వారిదయవల్ల ఆలోటును కొంతవరకు తీర్చటానికి "గోలకొండ కవులసంచిక" కొంతదాన్ని వెలువరించారు. కాని లేకుంటే ఆంధ్రమాత్రమూ గతికుండేదిగాదు. ఆ సంచికకు అనంతరము ఇప్పటికి ఇంకా అంతమందికవులు న్నారు కనిపించకుండా, కాగా దానికి కారణం ఆగుపడుట లేదు. — ఎంతవరకూ ఎవడు పెట్టుకుంటేవాడికి తీర్చుకోవాలిగాని మరొకడు కల్పించుకుని కార్యక్రమము పూనుకోటమో పనిచేసేవాడికి సహాయము చేయటమో — ఏం చేతామన్నా అంతకంతగా — ఏవైనా ఎవరిమట్టుకువాళ్లు ఎప్పుడుబడితే అప్పుడు రించి నానిని చెయ్యకడుక్కున్నట్టునా కేంపట్టిందనో, ఎవరిమట్టుకు నామాలకాళి అన్నట్టు మూరకూ వంగా కూర్చోటమో గాని ముందుకురికి జేసినదానికి చేస్తున్నాననో — నేను పనిచేస్తాననో వస్తే మనదృష్టమూ లేక ఎంతకాలం ఓలాడుతూ ఉండేది? జరిగినదేదో జరిగినది. ఇప్పుడైనా సుప్రభాతముగాకతప్పదు. ప్రస్తుతం వర్ధంతి సంచికను ప్రకటించడం బాలా న్యాయం —

సంచికా ప్రకటనలో వేసే సభా సంకల్పాలు నెరవేర్పు. — సాహిత్యంలో సమా నియమ మహాసభలో ఏవో తీర్మానాలు చేసినట్టు విన్నాను. కార్యం చూడలేదు. నేనూ ముందుకు నాలుగుమాటలు దీన్ని గురించి ఒక దీర్ఘప్రకటనచేశాను. అదిఅంతే. ఇంకా వారు దీనివిషయమై తమఅభిప్రాయాలు ప్రకటించటమో, ఏవరితగ్గులాంటి చక్కని వారిత్రిక సుదోషమూ — కేంద్రమూలన స్థలంలో సమావేశమై మాట్లాడుకోవటమో జరిగితే కర్తవ్యానికి ఎంతో ఉత్సాహమూ — సుకృతమూ — ఏర్పడేది! — ఈటడైనా వచ్చేసభలో దీనివిషయమై తగువిర్పాట్లు జరిగితే సంతోషించవచ్చు. దీనికి రాజకీయంతోనూ మతంతోనూ సంబంధంఉండకూడదు. ఆంధ్రమహాసభ ద్వారా జరిగితే దానికి సంబంధం లేదేమోనని (లేకపోయినా) చాలామంది అపోహపడి జంకిరాకపోవచ్చును. కాబట్టి ఆంధ్రమహాసభ వారు "ఆంధ్రసంబంధాల యీసాహిత్య పరిషత్తుకు ఏమీ లేదు. మీరంతాదయచేసి పరిషత్తుస్థాపించదలిచితే మాచేతనైనసాయం మేము కూడా చేస్తాము" అని ని. రా. కవులకూ పండితులకూ ఒక్క ఆహ్వానాన్ని గోలకొండలోనే ప్రకటించినట్లయితే చక్కని కార్యప్రణాళికతో పరిషత్తు స్థాపనజరుగుతుందని నావృఢవిశ్వాసము. ప్రస్తుతం దేశంలో పలుకుబడిగలిగి ఆంధ్రమహాసభ కనక దానికిఈ సాలగము లైనశాఖలనుగూడా స్థాపించి అనేకప్రమాణాస్తులను సాధించడం శ్రేయస్కరము.

నిజాంరాష్ట్రాంధ్రగ్రంథాలయ సంఘమనిన్నీ దానికి గౌ. కార్యదర్శులు శ్రీమాడా రామానుజస్వామిగారనిన్నీ, చాలాకాలముక్రిందట ఒకప్రకటన నదిశాను గోలకొండపత్రికలో, (గ్రంథాలయాలభోగట్టా తెలుసుకోటానికి జారుచేసినది.) దానితర్వాత కొంతకాలానికి ఖమ్మంమెట్టులో ఒక మహాసభ సనుపరిపి ఏవో తీర్మానాలు చేశారు. (అప్పుడు నేనూ అక్కడేవున్నా) అసలు ఆ తీర్మానాలేమైనవీ, ఆసంఘము ఏమైనదీ అప్పటి నుంచీ ఇప్పటివరకూ ఎక్కడా కనాలేదు వినాలేదు. మనరాష్ట్రంలో గ్రంథాలయాలకు సర్కారు సహాయంచేయాలని చట్టమైనట్టు తెలిసినది. అనేకగ్రంథాలయాలకు ఆవిధమైనసాయం ప్రారంభమౌతున్నది. ముందైనా సదరు గ్రంథాలయసంఘమువారూ ఆంధ్రమహాసభవారూ జాటిమొక్క — అజా-పజా-తెలుసుకుంటేగాని జీర్ణకోశంలాంటి గ్రంథకోశాలు బాగుపడవు. అవి బాగుపడితేనేగాని తరవాత రంగం ఆకాసద పడు — ఆంధ్రమహాసభకు అనుబంధంగా ఇంకా స్థాపించవలసినశాఖలున్నవి. ఐనా ప్రస్తుతం గ్రంథాలయశాఖనూ, సాహిత్యశాఖనూ స్థాపించి ఒకటి రెండు సంవత్సరాలు చూస్తే తరువాత తరువాతిశాఖల స్థాపనాలోచనచేయవచ్చును. గ్రంథాలయ కార్యకర్తలనుగూడా ఈమహాసభకు ఆహ్వానిస్తే వారువస్తారు. చక్కగాజరిగిపోతుంది ఈశాఖలన్నీ ఆంధ్రమహాసభకే అంటగట్టడం ఎందుకంటే ఆయాశాఖలవాళ్ళు బైటికివచ్చి ఉత్సాహంతో పనిచెయ్యటానికి అన్నివిధాలా అనుగుణమున్నకారణంచేత స్వతంత్రంగా సార్వజనికోద్యమాలు సాధించటానికి ధైర్యవహించగాలేమ అందువల్ల దానికిదాటుదేలిన ఆంధ్రమహాసభయే అంటిరినీ దగ్గరకు పిలుచుకుని అభయహస్తంతో దారిజూపితే ఆయామార్గాలలో వారువారు విహరిస్తారు.

సాహిత్యం అంటే! పాటలూ — పద్యాలు, అన్నారు ఈమధ్యన ఒకపెద్దలు. అంతేనా ఇంకా ఏమున్నాయోదో కొత్తపరిషత్తు స్థాపించమని మాట్లాడేప్పుడువినవచ్చిన, "సాహిత్యం అంటే మనసుమీద పనిచేసే ఒకానొక అమూల్య రసాయనం అని నాతాత్పర్యం"—

తమకర్తవ్యాలలో వీటికిగూడా ఇదివరకే స్థానమిచ్చినందుకు ఆంధ్రమహాసభ కార్యకర్తలు ప్రశంసార్హులు.

వెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి,
వేంసూరు.

మంచిరకపు వస్త్రములు

మంచిదుస్తులే గొప్పతనము, మానవుడు ఎన్నికష్టములలోనిక్కినను మంచి దుస్తులపై దృష్టిపడిన సంతోషపడును. మీకు క్రొత్తఫ్యాషను అనేకరకములబట్టలు కావలసిన పత్తరుగట్టిపైనల ప్రసిద్ధదుకాణమునకు విచ్చేయుడు. ఇచ్చట స్త్రీపురుషులకు ప్రతి అవసరములగుడ్డలు తక్షణం లభించగలవు. ఇంతపెద్ద క్రొత్తగుడ్డలనిలవ చూచినపిదప మీకు నచ్చదనేమాట లేదు. ధరలుకూడ బజారుకంటె తక్కువ.

సౌలభ్యముకొరకు టెలిఫోన్ నం. 2769
జ్ఞాపకముంచుకొనుడు

క్రేపు, సిల్కు, వుల్లింగు ఒకే అపూర్వ కేంద్రము

పెంటోజీ

ముస్లిం లీగు సత్యాగ్రహం చేయునా?

కరాచి, ఏప్రిలు 30

సింధురాష్ట్ర మంత్రివర్గమందు విద్యాశాఖమంత్రియగు పీర్ ఎలాహిబక్షుగారు ఢిల్లికి ముస్లింలీగు మహాసభనుపోయి యుండి తిరిగివచ్చినప్పుడు వారిని నేను "యునైటెడుప్రెసు" ప్రతినిధి కలియగా, వారు బ్రిటిషుప్రభుత్వము పాకిస్థానకోరిక విషయంలో యిప్పటి వైఖరినే అవలంబించుచున్నచో, ముస్లింలీగు తీవ్రచర్య గైకొనవచ్చునని సూచించిరి. ఇదికొంచెము హెచ్చుతగ్గుగా కాంగ్రెసు సత్యాగ్రహపద్ధతి ననుసరించియుండుననిరి. ఈవిషయంలో నిర్ణయము కరాచిలో రాబోవు క్రిస్మసు కాలంలో జరుగగల లీగుమహాసభసమావేశములో నిర్ణయించ బడగలదనిరి.

అమెరికా అధ్యక్షుని ప్రతినిధియగు ఫిలిప్సుగారు గాంధిమహాత్మునితో సంభాషించుటకు వైస్రాయిగారు యిష్టపడకుండుట జిన్నాగారికి ఎంతమాత్రము సంతోషము కలిగించలేదని.

హైదరాబాదులో రేషనింగు

ముఖ్యమునైన ఆహార పదార్థములకును, ఇతర పదార్థములకును రేషనింగుపద్ధతిని హైదరాబాదు నగరంలో ప్రవేశపెట్టుటకై మ.ఘ.వ. నిజాం ప్రభుత్వమువారు ఆలోచించుచున్నట్లు అనుకోనబడుచున్నది. ఇందుకై ఏ.ఆర్.పి. అధికారులు ప్రతియింటిలోను ఎందరెందరుయున్నారో లెక్కలనుతీసికొనుచున్నారని అనుకోనబడుచున్నది. ఒకటి రెండు నెలలలో ఈరేషనింగుపద్ధతిని ప్రారంభించవచ్చునట.

(దక్కన్ క్రానికల్)

బ్లాకౌట్ నిబంధనల సడలింపు

ఇకముందు హైదరాబాదురాజ్యంలో పబ్లికువీథి దీపాలకు యిప్పుడు ఆచ్ఛాదనలుండునాటిని అట్లేయుంచి తక్కినవాటిని వెలిగించుకొనవచ్చునని ప్రకటన చేయబడినది.

శ్రీనిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘ విద్వత్ పరిషత్ సభాధ్యక్షులగు బ్రహ్మశ్రీ ఉ.వే. శ్రీమాన్ పంచాంగం వెంకటాచార్యులవారు స్వభానుసంవత్సర చైత్రబ౹౹౹3 శుక్రవారమునకు సరియగు ౨౩-౪-౪౩ నాడు అకస్మాత్తుగా దివంగతులైరి.

పి. వి. వరదాచార్య

* * *

బాలసరస్వతీ గ్రంథాలయము

(స్థా.౫.) గౌలిగూడచమన్ హైదరాబాదు

ఈగ్రంథాలయముయొక్క కార్యకర్తలసమావేశము ౨౬ ఖుర్దాదు ౫౨ తేదినాడు జరిగినది. కార్యదర్శియగు యమ్. కె. రావుగారికిని, అధ్యక్షులగు రావాడ సత్యనారాయణరావుగారికిని గ్రంథాలయపాలన విషయమున కొంతవాగ్వాదము జరిగినది. గ్రంథాలయమునకు అధ్యక్షులు సుమారు రెండువందలరూపాయిల పుస్తకములను ఇప్పించియుండిరి. అందు ఒక్కపుస్తకమైనను ఇప్పుడుకన్పించుటలేదు. ఈఆంధ్రగ్రంథాలయములో ఒక్కపుస్తకమయినను లేకుండుటయు పరిపాలకులు దానిగతిని సరిగాకన్పించుకొనకుండుటయు చాలశోచనీయమునగానున్నది. గ్రంథాలయమున ఒక్కసభనైనను జరుపుటలేదు. అధ్యక్ష కార్యదర్శులకు జరిగిన వాగ్వాదఫలితముగా కార్యదర్శిగారు రాజీనామానిచ్చిరి. ఎన్నికలను ముందు జరుపుటకునిశ్చయించిరి. ఈగ్రంథాలయము ౨౦ ఏండ్లనుండి నడచుచు దుదకీస్థితి వచ్చినది. ఇకనైనను కార్యకర్తలకు దీనియందు శ్రద్ధలేనిచో దీనిని కృష్ణదేవరాయల గ్రంథాలయమునకు ఒప్పగించి దానిశాఖగాచేసినచో బాగుండునని ఇచ్చటి ఆంధ్రప్రముఖులు పలువురు తలచుచున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయపు ప్రథమ ఎం.బి. పట్టభద్రులగు డాక్టరు శ్రీసర్వేపల్లి వెంకటేశ్వరరావుగారికి సికింద్రాబాదు ఆంధ్రమహాసభ ది 1-5-1943 (౨౬ ఖుర్దాదు ౧౩౫౨ఫ) మేస్తరు గోవిందరాజులునాయుడుగారి అధ్యక్షతను సికిందరాబాదు బట్టలవర్తకుల సంఘభవనమందు సన్మానముజరిపిరి. కల్నల్ వాకర్ మొదలగు వైద్యప్రముఖులు స్థానికవర్తక శిఖామణులు ఉద్యోగస్థులు పాల్గొనిరి. అల్పాహారములతోను తేనీటితోను సభముగింపబడినది.

* * *

తీరు ౨౩, ౨౪, ౨౫ తేదులలో మహారాష్ట్ర మహాసభయొక్క అధ్యక్షపదవికి ౧౧మంది అభ్యర్థులపేర్లు సూచితములయ్యెను. అందులో నలుగురు ఉపసంహరించుకొనినారు. ఇప్పుడు ఇద్దరు పోటీచేయుచున్నారు.

* * *

రాజాపన్నాలాల్ పిత్తి తింగిలివెంకట రామారెడ్డి మున్నగువారలుకొందరు గొప్పపెట్టుబడితో సికింద్రాబాదులో ఒకవాణిజ్యపుబ్యాంకును(మర్కెంటైయిల్ బ్యాంకు)ఏర్పాటుచేయదలచినట్లును, దానినిసికింద్రాబాదులో రిజిస్టరుచేయుటకై రెసిడెన్సి అధికారులనుకోరినట్లును, హైదరాబాదు దక్కన్ నగరములో దానిశాఖనొకదాన్నిస్థాపించదలచినట్లు "దక్కన్ క్రానికల్"ను తెలియుచున్నది.

* * *

ఢిల్లీలోజరిగిన అఖిలభారతదేశీయసంస్థానాల మహాసభ తెలంగాణమహాసభకు అధ్యక్షతవహించి తిరిగి స్వస్థానమగు హైదరాబాదు(దక్కన్)నగరమునకు విచ్చేసిన జనాబ్ [illegible] గారికి నాంపల్లి స్టేషనులో నాయకులు గొప్ప సన్మానమును

* * *

[illegible] సభను సమాప్తించి హైదరాబాదునగరపౌరులు [illegible] కొందరు విచ్చేసిన [illegible] గారిని నగరమునకు గొప్ప సన్మానములు చేసిరి. [illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా ... పోస్టేజితో ... రూపాయలు
ఆరు నెలలకు ,, ...
విడి ప్రతి ...
ఇతర ప్రత్యేకతలు ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkoda Patrika 6

Volu 17 — No 99 | Published on ever Monday and Thursday Hyderabad Dn | 6—5—1943

ఆంధ్ర మహా సభాధ్యక్షుని ఎన్నిక సమావేశములో

పోలీసు అమీను గారు చేరుట

(ప్రత్యేక విలేఖరి) హైదరాబాదు (దక్కను)

ఆంధ్రమహాసభా అధ్యక్షుని ఎన్నికకు సమావేశము ... మధ్యాహ్నము (3) గంటలకు శ్రీ ... రెడ్డిగారి అధ్యక్షతన జరిగెను. ... ప్రతినిధులు ... శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు ... ఎన్నిక జరిగినది. ...

పోలీసు అమీను చర్య

సమావేశము ప్రారంభము ... పోలీసు అమీనుగారు అనవసరముగా ప్రవేశించి ... కార్యాలయములోనికి వచ్చి అక్కడి కాగితములను చూచి ... ఉత్సాహముకలిగినది. ... సమావేశములోనికి కూడ అమీనుగారు దయచేసిరి. ... ప్రతినిధులు ... అధికారిని ... గంభీరముగా చెప్పి అక్కడనే సమావేశము ముగియునట్లుంచిరి.

దశమాంధ్ర మహాసభ

ఆహ్వాన సంఘము

(స్వ.వి.) హైదరాబాదు (దక్కను)

... లింగంపల్లి ముకర్రబ్ జంగ్ ... ఆహ్వానసంఘ కార్యాలయమునందు ... అధ్యక్షతన సభా సమావేశము జరిగెను. ... నివేదిక ... రూపాయలు ... శ్రీ ... గారు ... సభలో ఆలోచించుటకు ... ఆహ్వానసంఘ కార్యాలయమునందు జరుగు సభాచర్య, గోలకొండపత్రిక ... సమాచారములు పంపుట మంచిదని ...

...

కరువు ప్రదేశముల బాధానివారణ

... ఏర్పాటులు

...

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహాసభ అధ్యక్షుని ఎన్నిక

శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారి విజయము

హైదరాబాదు (దక్కను) ... దశమాంధ్ర మహాసభాధ్యక్షుని ... శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారికి ... శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ... దశమాంధ్రమహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు ...

చిక్కడపల్లి రామచంద్రరావు,
జి. రామారెడ్డి.
స్థాయిసంఘ కార్యదర్శులు.

...

... and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prat... A., B. L.